www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 196, మంగళవారం 18-8-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వెల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

సీతారామ ప్రాజెక్టు పనులు నాసి రకం



3లో..

రూ.11.50 కోట్లతో అభివృద్ధి పనులు



4వ పేజీల్లో

# బీజేపీ జాతీయ కార్యవర్గంలో భారీ మార్పులు

## పురంధేశ్వరికి జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియామకం

## తెలంగాణ నేతలకు పెద్దగా దక్కని ప్రాధాన్యత

## ఏడు నెలల తర్వాత నితిన్ నబిన్ కొత్త టీమ్



న్యూఢిల్లీ, ఆగస్టు 18 :

ఏడు నెలల తర్వాత భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన కొత్త టీమ్‌ను ప్రకటించారు. పార్టీ భవిష్యత్ వ్యూహాలు, సంస్థాగత బలోపేతాన్ని దృష్టిలో పెట్టుకుని కీలక పదవుల్లో మార్పులు, చేర్పులు చేశారు. కొత్త కార్యవర్గంలో పలువురు సీనియర్ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించగా.. మరికొందరికి పదవులు కొనసాగించారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులుగా మొత్తం 13 మందిని నియమించారు. ఇందులో రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, ఆంధ్రప్రదేశ్ నుంచి రామ్ మాధవ్, పురంధేశ్వరి వంటి కీలక నేతలకు చోటు దక్కింది. ఇదే సమయంలో తెలంగాణకు చెందిన డీకే అరుణను జాతీయ ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించారు. కొత్త జాతీయ కార్యవర్గంలో తెలంగాణకు ప్రాతినిధ్యం దక్కకపోవడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. జాతీయ ప్రధాన కార్యదర్శులుగా మొత్తం ఎనిమిది మందిని నియమించారు. మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి జాతీయ జనరల్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించారు. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న బీఎల్ సంతోష్‌ను సంస్థాగత ప్రధాన కార్యదర్శి పదవిలో కొనసాగించారు. ఆయనకు పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో కీలక బాధ్యతలు యథావిధిగా కొనసాగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డికి కూడా కొత్త బృందంలో కీలక బాధ్యత లభించింది. ఆయనను జాయింట్ కో-ఆర్డినేటర్‌గా నియమించారు. అలాగే కేంద్ర కార్యాలయ ..మిగతా 2లో



# నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం

## టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి

## ప్రజలను ఆఫీసులకు తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం

## మీడియా సమావేశంలో పొంగులేటి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 18 :

ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ అధికా రుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరపున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేటు ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి ..మిగతా 2లో

# సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవం

## గత పాలకులు టిమ్స్‌లకు కొబ్బరికాయలు కొట్టి వదిలేశారు

## డెబ్బై శాతం నర్సులు రోగికి సేవలు అందిస్తే, 30 శాతం డాక్టర్లే క్రిటికల్ కేర్ చూస్తున్నారు

## విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది

## వచ్చే ఏడాదికల్లా ఉస్మానియా సహా అన్ని ఆస్పత్రులు ప్రారంభిస్తాం

## సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 18:

తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటు లో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం ..మిగతా 2లో

# డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా..

## ప్రజల్లో గందరగోళం రేపిన 22ఎ జాబితా

## సిఎం రేవంత్ ఇల్లు జాబితాలో వచ్చాకనే చురుకు.. పాలనపై పట్టు లేదనడానికి ఇదే పెద్ద నిదర్శనం

## మీడియా సమావేశంలో హరీష్ ఆగ్రహం



హైదరాబాద్, ఆగస్టు 18

రాష్ట్రంలో 22ఎ సెక్షన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను తీవ్ర గందరగోళా నికి, అయోమయానికి గురి చేస్తోందని.. హరీశ్ రావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1999లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేశారు. కానీ ఆనాడు సీలింగ్ పరిధి నుంచి బయటపడి, క్లియర్ అయిన భూములను కూడా ఈ ప్రభుత్వం ఇపడు మళ్లీ తీసుకొచ్చి సీలింగ్ యాక్ట కింద 22ఎలో పెట్టడం ఏ రకమైన న్యాయం..ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన, పాలనపై పట్టు ..మిగతా 2లో



# కళ్యాణ లక్ష్మి కొనసాగుతుంది

## గత ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేదు

## అందుకే కోర్టుల్లో కేసులు వచ్చాయి.. దీనిపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేస్తున్నాం

## మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

హైదరాబాద్, ఆగస్టు 18 :

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి పథకంపై వివరించారు. కళ్యాణ్ లక్ష్మి పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేసిందన్నారు. అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హైకోర్టు మధ్యంతర ఆదేశాలకు ఇవ్వడం జరిగింది. దీనిపై డివిజనల్ బెంచ్ కు అప్పీల్ కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ఈ పథంలోని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ..మిగతా 2లో

# సర్ జాబితా విడుదల

## 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాల స్వీకరణ

## నోటీసులు అందుకోనున్న 92 లక్షల మంది సంబంధిత పత్రాలను సమర్పించాలి

## ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల స్వీకరణ

## 2.73 శాతం మంది చనిపోయిన వారిగా గుర్తింపు

## సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు

## 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తింపు

## అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల




హైదరాబాద్, ఆగస్టు 18:

తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ ప్రక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని ..మిగతా 2లో

# నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం

మొదటి పేజీ తరువాయి...

త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఏ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005- 994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేట్ భూమిని 22-ఏ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22-ఏ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సమీక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని మంత్రి వివరించారు. న్యాయబద్ధమైన మీ ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ లభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించాం. కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు.

# సర్ జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి...

గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించు కోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు. ఏ కారణంతో నోటీసు జారీ చేశావటరీ స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. పరిశీలన పక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ పక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగా అధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## బీజేపీ జాతీయ కార్యవర్గంలో భారీ మార్పులు

మొదటి పేజీ తరువాయి...

ఇన్‌చార్జ్‌గా తరుణ్ చుగ్‌ను నియమించారు. ఓబీసీ విభాగానికి కొత్త అధ్యక్షుడిగా అమర్‌పాల్ మౌర్యను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక వ్యవహారాల్లోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను పార్టీ కోశాధికారిగా నియమించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహించిన రాజేష్ అగర్వాల్ స్థానంలో పీయూష్ గోయల్ బాధ్యతలు చేపట్టనున్నారు.

## కళ్యాణ లక్ష్మి కొనసాగుతుంది

మొదటి పేజీ తరువాయి...

ఇలా అయిందన్నారు. కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వంలో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

## డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా..

మొదటి పేజీ తరువాయి...

లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రభుత్వ భూములను కూడా 22ఏ నిషేధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్‌లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇపడు 22ఎలో పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్‌మెంట్ ప్లాట్లను కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇపడు ఎక్కడికి పోవాలని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ంలో ఉందన్న విషయం చాలామంది సామాన్యులకు తెలియడం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బులు చెల్లించిన తర్వాత.. చివర్లో మీ భూమి 22ఏ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ్మును నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఔక్షఅ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇపడు అవే భూములను తీసుకొచ్చి 22ఏ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు హరీశ్ రావు. 22ఏ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారిందన్నారు. రెవెన్యూ శాఖలో ఏ పని కావాలన్నా, 22ం నుంచి భూమిని బయటకు తీయాలన్నా 30 శాతం కమీషన్ ఇవ్వాలనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. 30 శాతం కమీషన్ లేనిదే రెవెన్యూ శాఖలో ఒక్క ఫైల్ కూడా కదలడం లేదు. చివరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ ప్రొహిబిషన్ లిస్ట్‌లో ఉందంటే ఆశ్చర్యం కలుగుతోంది. తన సొంత ఇంటికి సెగ తగిలే సరికి ప్రభుత్వంలో హడావిడి మొదలైందన్న హరీశ్ రావు. మీకు చురుకు తగిలితేనే కానీ సామాన్యుల బాధలు పట్టవా స్వయంగా ముఖ్యమంత్రి పరిస్థితే ఇలా ఉంటే, ఇక రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి. వాళ్ల గోడు ఎవరు వినాలి. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు ఉంది ఈ ప్రభుత్వ తీరని హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# సనత్ నగర్ టిమ్స్ ప్రారంభోత్సవం

మొదటి పేజీ తరువాయి...

చేస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ ను ప్రారంభించుకున్నాం సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ. 21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం. ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే, పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదు. టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు. మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం వివరించారు. ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి. 2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం. అన్నారు. కార్యక్రమంలో మంత్రులు దావటరీదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఆగస్టు 17 :**

పటాన్ చెరు పట్టణానికి చెందిన సీసాల రాజు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న పటాన్ చెరు--తిరుపతి పాదయాత్రను సోమవారం పట్టణంలోని మహంకాళి దేవాలయం వద్ద పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో వరుసగా 22 సంవత్సరాలుగా తిరుపతికి పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక విశ్వాసంతో చేపడుతున్న ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలని, యాత్రికులందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం కిష్టారెడ్డిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాణిక్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుపతి పాదయాత్రను కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు సురక్షితంగా తిరుపతి చేరుకుని స్వామివారిని దర్శించుకోవాలని ఆకాంక్షించారు.



# నూతన కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధుల కేటాయింపు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### అంజనాద్రి నగర్‌లో రూ.20 లక్షలతో యుజిడి పనులకు శంకుస్థాపన

**అమీన్ పూర్, ఆగస్టు 17:**

నూతనంగా ఏర్పడుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని నర్రేగూడెం అంజనాద్రి నగర్ కాలనీలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న యుజిడి (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు సోమవారం ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర సౌకర్యాలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. నూతన కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ వాటిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. య యుజిడి పనులు పూర్తయితే కాలనీ ప్రజలకు మురుగునీటి సమస్య నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలరాజు, ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఇంజనీర్ వెంకటరమణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



| AC No. | AC Name | Male | Female | Third Gender | Total |
|---|---|---|---|---|---|
| 48 | Ibrahimpatnam | 129464 | 129835 | 18 | 259317 |
| 49 | Lal Bahadur Nagar | 169718 | 168135 | 66 | 337919 |
| 50 | Maheswaram | 168622 | 170654 | 30 | 339306 |
| 51 | Rajendranagar | 195556 | 192706 | 16 | 388278 |
| 52 | Serilingampally | 226448 | 217030 | 66 | 443544 |
| 53 | Chevella | 108833 | 109438 | 3 | 218274 |
| 83 | Kalwakurthy | 109734 | 107153 | 3 | 216890 |
| 84 | Shadnagar | 104006 | 105111 | 7 | 209124 |
| Total | | 1212381 | 1200062 | 209 | 2412652 |

Electors as on 17.08.2026

# జిల్లాస్థాయిలో ముసాయిదా ఓటరు జాబితా విడుదల

### సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, మార్పులు, సవరణలకు దరఖాస్తు చేసుకోవాలి

రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 17 తేదీన ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను ప్రతి అర్హత కలిగిన ఓటరు పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా లేదా మార్పులు, సవరణలు అవసరమైనా సెప్టెంబర్ 16, 2026లోగా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

**జిల్లాలో 24,12,652 మంది ఓటర్లు**

17 తేదీ నాటికి జిల్లాలోని సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం మొత్తం 24,12,652 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 12,12,381 మంది పురుషులు, 12,00,062 మంది మహిళలు, 209 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

**నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు:**

- 48--ఇబ్రహీంపట్నం: 2,59,317
- 49--ఎల్.బి. నగర్: 3,37,919
- 50--మహేశ్వరం: 3,39,306
- 51--రాజేంద్రనగర్: 3,88,278
- 52--శేరిలింగంపల్లి: 4,43,544
- 53--చేవెళ్ల: 2,18,274
- 83--కల్వకుర్తి: 2,16,890
- 84--షాద్‌నగర్: 2,09,124

రంగారెడ్డి ,ఆగస్టు17:

జిల్లాలో అత్యధికంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 4,43,544 మంది ఓటర్లు ఉండగా, ఆ తరువాత రాజేంద్రనగర్‌లో 3,88,278 మంది, మహేశ్వరంలో 3,39,306 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు పరిశీలించుకోవాలి

అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హుల పేర్లు లేకుండా పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు సి. నారాయణ రెడ్డి తెలిపారు.

ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హత కలిగిన వ్యక్తులు, అలాగే ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు కోరుకునే వారు నిర్ణీత గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు లేదా సవరణలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తుది ఓటరు జాబితా రూపొందిస్తామని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి తెలిపారు.

అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు, వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన కోరారు.



డాక్టర్‌అంబేద్కర్ ,బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు..

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై కాంగ్రెస్ కుట్ర:

### బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ ధ్వజం

**శేరిలింగంపల్లి : ఆగష్టు 17:**

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రమైన కుట్రకు పూనుకుందని మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ పథకాల్లో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిరసనగా నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దళిత నేత బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు వినతిపత్రాన్ని అందజేశారు. అభివృద్ధిని, ఆడబిడ్డల భవిష్యత్తును అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పేదింటి ఆడబిడ్డల కల నెరవేర్చేందుకు మేనమామగా రూ లక్ష 116 అందించి మహత్తరమైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఈ పథకాల వల్ల బాల్యవివాహాలు తగ్గి ఆడపిల్లలు 18 సంవత్సరాల వరకు చదువుకునే అవకాశం లభించిందని తెలిపారు.

**హామీలను విస్మరించిన రేవంత్ ప్రభుత్వం**

అధికారంలోకి రాకముందు రూ. 1,00,116తో పాటు తులం బంగారం ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక ఆ హామీని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఆడబిడ్డలు తులం బంగారం గురించి ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక, పథకాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. కోర్టు స్టే ఎత్తివేసి చెక్కులు పంపిణీ చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హైకోర్టు నాలుగు నెలల సమయమిచ్చినా కౌంటర్ దాఖలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఫలితంగానే స్టే వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే కోర్టులో కౌంటర్ దాఖలు చేసి స్టే తొలగిపోయేలా చర్యలు తీసుకోవాలని, అలాగే నిలిచిపోయిన ఆసరా పెన్షన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సిద్ధంగా ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో ట్రాఫిక్ భద్రతపై జాయింట్ సీపీ మార్క్

### ఖాజాగూడ డీపీఎస్ వద్ద పాత యూ-టర్న్ బంద్ 70 మీటర్ల ముందే కొత్తది!

### మల్కంచెరువు వద్ద డేంజర్ యూ-టర్న్ ఎత్తివేతకు ఆదేశం నేరుగా రంగంలోకి దిగిన ట్రాఫిక్ జాయింట్ సీపీ సున్‌ప్రీత్ సింగ్

**శేరిలింగంపల్లి : ఆగష్టు 17:**

సైబరాబాద్ పరిధిలో ప్రజలు సురక్షితమైన, రద్దీ లేని ట్రాఫిక్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం క్షేత్రస్థాయి చర్యలను తీవ్రతరం చేసింది. దీనిలో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్, సోమవారం ఖాజాగూడ, మల్కంచెరువు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. స్థానిక ట్రాఫిక్ అధికారులతో కలిసి పర్యటించిన ఆయన, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించి వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న పాయింట్లపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.



ట్రాఫిక్ అంతరాయాలప క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న జాయింట్ సీపీ ఇతర అధికారులు...

**రాంగ్ రూట్ ప్రయాణాలకు చెక్:**

ఖాజాగూడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద నిత్యం పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీ, రాంగ్ రూట్ ప్రయాణాలను అరికట్టేందుకు జాయింట్ సీపీ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం ఉన్న పాత యూ-టర్న్‌ను పూర్తిగా మూసివేసి, దానికి సుమారు 70 మీటర్ల ముందే నూతన యూ-టర్న్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన యూ-టర్న్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ మార్పు వల్ల ప్రమాదాలు తగ్గడమే కాకుండా, రాంగ్ రూట్ డ్రైవింగ్‌కు అడ్డుకట్ట పడుతుందని స్పష్టం చేశారు.

**మల్కంచెరువు వద్ద గందరగోళానికి ముగింపు:**

అనంతరం మల్కంచెరువు వెనుక వైపు ఉన్న హైటెన్షన్ రోడ్డును సందర్శించిన జాయింట్ సీపీ, అక్కడి ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించారు. అతి తక్కువ దూరంలోనే రెండు యూ-టర్న్‌లు ఉండటం వల్ల వాహనదారులు తీవ్ర గందరగోళానికి గురై ప్రమాదాల బారిన పడుతున్నారని గుర్తించారు. ఈ ముప్పును నివారించేందుకు ఆ రెండు యూ-టర్న్‌లను తక్షణమే మూసివేయాలని ఆదేశించారు.

రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం వాహనాల సజావు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని రక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని శేరిలింగంపల్లి ఏడీసీపీ మాదాపూర్ ఏసీపీ రాయదుర్గం ఎస్ హెచ్ ఓ లను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పలువురు స్థానిక ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుకు సైడ్ డ్రైనేజీలు నిర్మించాలి

**– ప్రజావాణిలో ఎంపీడీవోకు గాదెపాడు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ వినతి**



**కారేపల్లి, ఆగస్టు 17(భద్రాద్రి న్యూస్ రాములు ):** మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నూతనంగా ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమంలో గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి పాల్గొని సమస్యలపై అధికారులకు వినతిపత్రం అందజేశారు. గాదెపాడు, కోమట్లగూడెం గ్రామపంచాయతీల పరిధిలో నిర్మించిన బీటీ రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీలు నిర్మించాల్సి ఉండగా, సంబంధిత కాంట్రాక్టర్ డ్రైనేజీ పనులు పూర్తి చేయకుండానే వెళ్లిపోయారని వారు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిలిచిపోయి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు.
పెండింగ్‌లో ఉన్న సైడ్ డ్రైనేజీ పనులను సంబంధిత కాంట్రాక్టర్‌తో వెంటనే పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్టర్ పనులు చేపట్టని పక్షంలో నిబంధనల ప్రకారం వేరే వారికి పనులు అప్పగించి డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేసేలా చూడాలని ఎంపీడీవోకు అందజేసిన వినతిపత్రంలో కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి కోరారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఆగస్టు 18, 19 తేదీల్లో రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపు**



**కారేపల్లి, ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్ రాములు ):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 18, 19 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్లు గ్రామపంచాయతీ కార్మికులు తెలిపారు. ఈ మేరకు సోమవారం సింగరేణి మండల ఎంపీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సింగరేణి మండల కన్వీనర్ కే. నరేంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామాల పారిశుద్ధ్యం, ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో గ్రామపంచాయతీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పంచాయతీ సిబ్బందిని రెండో పీఆర్సీలో చేర్చి గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని కోరారు. అలాగే జీఓ నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు గ్రీన్ ఛానల్ ద్వారా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రతినెలా సకాలంలో జమ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించి వారి కుటుంబాలకు భద్రత కల్పించాలని నరేంద్ర కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) మండల కార్యదర్శి ఎస్. నాగేశ్వరరావు, బోళ్ల కొమరయ్య, పాలిక తిరపయ్య, యాదగిరి, ఉపేందర్, అచ్చయ్య, ఆధర్ల శ్రీను, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనం, రైతు వేదికకు భూమి విరాళం

**రూ. విలువైన 11 ఎకరాల భూమిని అందించిన డాక్టర్ పర్స పట్టాభి రామారావు--విజయలక్ష్మి దంపతులు**



**కారేపల్లి, ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్ రాములు ):** ఉసిరికాయలపల్లి గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూ డాక్టర్ పర్స పట్టాభి రామారావు, విజయలక్ష్మి దంపతులు ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు రైతుల సంక్షేమానికి ఉపయోగపడేలా పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక ఏర్పాటుకు ఏకంగా 11 ఎకరాల భూమిని దాతృత్వంగా అందజేశారు. పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు 10 ఎకరాల భూమిని, రైతు వేదిక నిర్మాణానికి ఒక ఎకరం భూమిని దంపతులు విరాళంగా అందించారు. గ్రామ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంతటి విలువైన భూమిని అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. పల్లె ప్రకృతి వనం ద్వారా గ్రామంలో పచ్చదనం పెంపొందడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, రైతు వేదిక ద్వారా రైతులకు సమావేశాలు, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామానికి ఉపయోగపడే శాశ్వత వసతుల కోసం దంపతులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటమైసమ్మ తల్లి చైర్మన్, ఉసిరికాయలపల్లి సర్పంచ్ వరలక్ష్మి రాజుతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి భూమిని విరాళంగా అందించిన డాక్టర్ పర్స పట్టాభి రామారావు, విజయలక్ష్మి దంపతులను అభినందించి, సేవాభావాన్ని కొనియాడారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం దాతలు ముందుకు వచ్చి విలువైన భూమిని అందించడం ఇతరులకు సైతం స్ఫూర్తిదాయకమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు భవిష్యత్తులోనూ ప్రజల సహకారం అవసరమని వారు అన్నారు.

## మాదారం తీజ్ వేడుకల్లో డాక్టర్ బాదావత్ రవి సందడి



**సింగరేణి, ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్ రాములు):** మండలంలోని మాదారం గ్రామంలో తీజ్ వేడుకలను గిరిజన సంప్రదాయాలు, ఆచారాలను ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. మిషన్ వాక్ ఫౌండర్ డాక్టర్ బాదావత్ రవి, ఆయన మిత్రుడు, ఆర్మీ సైనికుడు దశరథ్ వేడుకల్లో పాల్గొని గిరిజన సోదరులతో కలిసి తీజ్ సంబరాల్లో భాగస్వాములయ్యారు. మాదారం మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంప్రదాయ పద్ధతుల్లో తీజ్ వేడుకలను నిర్వహిస్తూ గిరిజన సంస్కృతి, ఆచార సంప్రదాయాలను చాటిచెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ బాదావత్ రవి మాట్లాడుతూ గిరిజన సమాజానికి ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తీజ్ వంటి పండుగలు గిరిజనుల ఐక్యతను పెంపొందించడంతో పాటు భావితరాలకు మన సంస్కృతిని పరిచయం చేస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మిషన్ వాక్ సభ్యులు డాక్టర్ హాజ్రా, షేర్ ఖాన్, సాయి, నరేష్ రంగ, భద్రు తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మిషన్ వాక్ సభ్యులు, యువతీ యువకుల సమక్షంలో తీజ్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

## ఆగస్టు 19న విద్యుత్ ఉద్యోగుల మహా ధర్నా

**- ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ మానుకోవాలి..**

**పాల్వంచ, ఆగస్టు 17(భద్రాద్రి న్యూస్):** విద్యుత్ సంస్థల ఉద్యోగులు ఆర్టిజన్ లు ఎదుర్కొంటున్న పలు సమస్యల మీద టి జి పి ఈ జె ఏ సి విద్యుత్ సంస్థల యాజమాన్యాలకు పలు మార్లు విజ్ఞప్తి చేసినా, ఎటువంటి స్పందన లేదు. వేలాది మంది ఉద్యోగులు రోడ్డుమీదకు వచ్చి తమ నిరసన వ్యక్తం చేస్తున్నా యాజమాన్యాలు స్పందించిన దాఖలాలు లేవు. పి ఆర్ సి వెంటనే నియమించాలని వై టిపిఎస్ లో ని ఏ హెచ్ పి మరియు సిహెచ్ పి ప్రైవేటీకరణ ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆర్టిసన్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, 1999 నుండి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు ఋాఖీ సదుపాయం కల్పించాలని, జూఖీ సీలింగ్ ని ఎత్తివేయాలని, రెగ్యులర్ ప్రమోషన్లను కల్పించాలని, అన్ని కేడర్ లలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని చాలా కాలంగా టి జి పి ఈ జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో కన్వీనర్ యాస్మిన్ మాట్లాడుతూ ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (ఛూఆ)లోని ఏ హెచ్ పి ( యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ) మరియు సిహెచ్ పి (కోల్డ హ్యాండ్లింగ్ ప్లాంట్ )లను ప్రైవేటీకరించే ప్రతిపాదనలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ టి జి పి ఈ జెఎసి ఆధ్వర్యంలో గత 45 రోజులుగా తెలంగాణ విద్యుత్ రంగంలోని ఉద్యోగులు, ఇంజనీర్లు, కార్మికులు మరియు ఆర్టిజన్ లు నిరంతర ఆందోళన కార్యక్రమం చేపట్టామని. ప్రభుత్వ రంగంలోని కీలక విద్యుత్ ఉత్పత్తి సంస్థలను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లడం వల్ల ఉద్యోగ భద్రతతో పాటు విద్యుత్ రంగ భవిష్యత్తుపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని టి జి పి ఈ జె ఎ సి ఆందోళన వ్యక్తం చేస్తుందని తెలిపారు. ఈ అంశాలపై యాజమాన్యానికి ఇప్పటికే అనేక సందర్భాలలో తమ అభ్యంతరాలను తెలియజేసినప్పటికీ, గత 45 రోజులుగా ఉద్యోగులు శాంతియుతంగా వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు యాజమాన్యం టి జి పి ఈ జె ఎ సి ప్రతినిధులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పై చర్చలకు యాజమాన్యం ముందుకు రాకపోవడంతో, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని జేఏసీ నాయకులు నిర్ణయించారని. ఈ నేపథ్యంలో 2026 ఆగస్టు 19న హైదరాబాద్ విద్యుత్ సౌధ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు టి జిపిఈఏజేఏసీ ప్రకటించింది. ఈ ధర్నాలో టీ ఎస్ ఎస్ జెన్కో, టిఎస్ ట్రాన్స్కో, టి జి ఎన్ పి డి సి ఎల్ ,టి జి ఎస్ పి డి సి ఎల్ , , తదితర విద్యుత్ సంస్థలకు చెందిన అన్ని గుర్తింపు పొందిన యూనియన్లు, అసోసియేషన్లు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మరియు వేలాది మంది ఉద్యోగులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ మహా ధర్నా కి కే టి పి ఎస్ కాంప్లెక్స్ నుంచి భారీగా నాయకులు మరియు ఉద్యోగులు తరలి వెళ్లడానికి సిద్ధం అవుతున్నారని. సుమారు 500 మందికి పైచిలుకు ఉద్యోగులు వెళ్ళడానికి సన్నాహాలు చేస్తున్నట్లు– టి జి పి ఈ జె ఎ సి కే టి పి ఎస్ వారు తెలిపారూ.



గత 45 రోజులుగా ఉద్యోగులు వర్షం, ఎండను లెక్కచేయకుండా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమస్యను పరిష్కరించేందుకు యాజమాన్యం చర్చలకు పిలుస్తుందని ఉద్యోగులు ఆశించారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్చలకు పిలుపు రాలేదు. అందువల్ల ఆగస్టు 19న విద్యుత్ సౌధ వద్ద నిర్వహించే భారీ ధర్నా ద్వారా మా డిమాండ్లను మరింత బలంగా తెలియజేస్తాం అని అన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ కే రాజేందర్, డోలి శ్రీను, ఇంజనీర్లు బ్రహ్మాజీ, 15 35 యూనియన్ నాయకులు, అన్ని యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రూ.11.50 కోట్లతో అభివృద్ధి పనులు

**- విద్య, వైద్యం, అభివృద్ధికి కేరాఫ్ జారే ఆదినారాయణ : ఎంపీ రఘురామిరెడ్డి**

చంద్రుగొండ, ఆగస్టు 17 (భద్రాద్రి న్యూడ్ ప్రతినిధి): అశ్వరావుపేట నియోజకవర్గంలో రూ.11.50 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శ్రీకారం చుట్టారు. చంద్రుగొండ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణను అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వద్ద నుంచి నిధులు సమీకరించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ సీసీ రోడ్లు, పాఠశాలలకు ప్రహరీ గోడలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీ నిధులను సైతం నియోజకవర్గ అభివృద్ధికి కేటాయిస్తూ, ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు.

**చంద్రుగొండ మండలంలో రూ.2.23 కోట్ల పనులు**



చంద్రుగొండ మండలంలో రూ.2 కోట్ల 23 లక్షల 50 వేల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎంపీ, ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మండలంలోని కరిసెలబోడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. వంకనంబరు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బాల్యతండలో పాఠశాల ప్రహరీ గోడను, రావికంపాడు, తిప్పనపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మహమ్మద్‌నగర్‌లో నూతన అంగన్‌వాడీ భవనం, ప్రహరీ గోడను, వంటిగుడిసెలో ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన హ్యాండ్‌పంప్‌ను ప్రారంభించారు. సీతాయిగూడెంలో మెరుగైన రవాణా సౌకర్యం కోసం బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగ కాంగ్రెస్ పార్టీ దిమ్మ వద్ద పార్టీ



జెండాను ఎగరవేసి నెలలో ప్రతి చివరి శనివారం గ్రామాలలో కావలసిన మెరుగైన పది రూపాయల కోసం సమావేశాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జారే తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆత్మ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్, తుమ్మ రాంబాబు, గుగులోతు బాబు, తుమ్మలపల్లి సురేష్, సర్పంచులు గుగులోతు బాబు, మాలోతు గోపాల్, కె.వి.ఆర్., ఇస్లావత్ రుక్మిణి, భూక్య సరిత, పద్మ, ధరావత్ రామారావు, బొర్రా సురేష్, కాశీ విశ్వనాథ్, భద్రయ్య, బోయిన భోగి కోటేశ్వరరావు, గుగులోతు రాములు, ప్రసాద్, కృష్ణవేణి, సారేపల్లి శేఖర్,ఇమ్రాన్, నిమ్మగడ్డ శ్రీను, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ లోకి 50 మంది ఆటో కార్మికులు చేరిక..!!

**- ఏఐటీయూసీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కంచర్ల జమలయ్య**

**జూలూరుపాడు/చంద్రుగొండ(భద్రాద్రి న్యూస్)ప్రతినిధి బలరాం :** టియుసిఐ నుంచి ఏఐటీయూసీ పోరాటాలకు ఆకర్షితులై 50 మంది ఆటో కార్మికులు ఏఐటీయూసీలోకి చేరారు సోమవారం వారికి ఏఐటియుసి (ఆటో వర్కర్స్ యూనియన్) రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య కండువా కప్పి వారిని ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం మండల కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ఆటో కార్మికులు నష్టపోతున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి కాలం గడుపుతున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న అమలు చేయటంలో పూర్తిగా వైఫల్యం చెందారని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఆటో కార్మికులకు ఆటో స్టాండ్లు లను ఏర్పాటు చేయాలని అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల ద్వారా ఆటోలు ముంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కంచర్ల రాఘవేంద్రరావు,వలమల సామేలు గార్లపాటి



వీరభద్రం యాసా రోశయ్య సిరిపురపు వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు గార్లపాటి శివకృష్ణ కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ అబ్బులు దేశి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలో భాషా పండితులు, పీఈటీలకు వెంటనే అప్‌గ్రేడ్ చేయాలి

***- 262 మంది ఉపాధ్యాయులకు న్యాయం చేయకపోతే కుటుంబ సమేతంగా ఆందోళనలు: టీట్స్***

*__కారేపల్లి, ఆగస్టు 17(భద్రాద్రి న్యూస్ రాములు ):__ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు వెంటనే అప్‌గ్రేడ్ కల్పించాలని ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ (టీట్స్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని 262 మంది ఉపాధ్యాయులకు న్యాయం చేయకపోతే కుటుంబ సమేతంగా దశలవారీగా ఆందోళనలు చేపడతామని టీట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూకర రాంబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యంపీ నాయక్, మాలోత్ ప్రతాప్ సింగ్ హెచ్చరించారు. టీట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డైరెక్టర్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరిధిలో పనిచేస్తున్న సుమారు 14 వేల మంది భాషా పండితులు, పీఈటీలకు ప్రభుత్వం అప్‌గ్రేడ్ కల్పించిందన్నారు. అయితే గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని నాలుగు ఐటీడీఏ ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న కేవలం 262 మంది భాషా పండితులు, పీఈటీలకు ఇప్పటివరకు అప్‌గ్రేడ్ కల్పించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు.*

*24 నెలలుగా పోరాటం గత రెండు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను కలిసి సమస్యను పరిష్కరించాలని విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 262 మంది ఉపాధ్యాయుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి అప్‌గ్రేడ్ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.*

**న్యాయం చేయకపోతే దశలవారీగా ఆందోళనలు**

*262 మంది ఉపాధ్యాయులకు వెంటనే అప్‌గ్రేడ్ కల్పించకపోతే కుటుంబ సమేతంగా నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలు, ఆమరణ దీక్షలు వంటి ఆందోళన కార్యక్రమాలను దశలవారీగా చేపడతామని టీట్స్ నాయకులు తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యను సానుకూలంగా పరిశీలించి తక్షణమే న్యాయం చేయాలని కోరారు.*

***ఇతర డిమాండ్లు*** *గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 20 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లకు (సీఆర్టీ) మినిమం టైమ్ స్కేల్ అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అలాగే*



*గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల వేతనాలను పెంచి మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని, ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఎలాంటి షరతులు లేకుండా హౌసింగ్ లోన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హౌసింగ్ లోన్ల ప్రక్రియను సరళీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్‌గ్రేడ్ కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులు, కాంట్రాక్టు ఉపాధ్యాయులు, డైలీ వేజ్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.*

# ప్రజల భద్రతే లక్ష్యంగా సీఐ నూనావత్ సాగర్

**- ప్రజలకు భరోసా.. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి**

**కారేపల్లి, ఆగస్టు 17(భద్రాద్రి న్యూస్ రాములు ):** ఒకప్పుడు తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించిన వ్యక్తి.. నేడు ఖాకీ దుస్తులు ధరించి ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు బాధ్యత వహిస్తున్నారు. ఉపాధ్యాయుడిగా అలవడిన ఓర్పు, సమస్యలను అర్థం చేసుకునే తీరు, ప్రతి వ్యక్తితో సానుకూలంగా మెలిగే విధానం ప్రస్తుతం పోలీసు విధుల్లోనూ ఆయనకు ఉపయోగపడుతోంది. మంచి పట్ల మంచితనం.. చట్టాన్ని ఉల్లంఘించే వారి పట్ల కఠినత్వం అనే విధానంతో కారేపల్లి ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సీఐ నూనావత్ సాగర్ ప్రజలకు చేరువవుతూ తనదైన శైలిలో పోలీసింగ్ కొనసాగిస్తున్నారు.

**ప్రజలకు అండగా.. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠినంగా**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునేలా భరోసా కల్పిస్తూ, వారి సమస్యలను ఓపికగా విని చట్టపరమైన పరిష్కారం చూపేందుకు సీఐ నూనావత్ సాగర్ ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అదే సమయంలో చట్టాన్ని ఉల్లంఘించే వారిపై మాత్రం ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

**గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**

కారేపల్లి మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల పరిస్థితులపై అవగాహన పెంచుకుంటూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం, అనుమానాస్పద పరిణామాలపై నిఘా ఉంచడం, సమాచారం అందిన వెంటనే స్పందించడం వంటి చర్యలతో నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

**ఉపాధ్యాయ అనుభవం.. పోలీసింగ్‌లోనూ ప్రత్యేకత**

గతంలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన అనుభవం ప్రజలతో మమేకమయ్యేందుకు ఎంతగానో దోహదపడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థులను ఓర్పుతో అర్థం చేసుకున్న అనుభవం.. నేడు పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్యుల సమస్యలను శ్రద్ధగా వినడంలో ఉపయోగపడుతోందని పేర్కొంటున్నారు.

**నేరం జరిగిన తర్వాత కాదు.. ముందస్తు చర్యలే లక్ష్యం**

నేరం జరిగిన తర్వాత కేసు నమోదు చేయడం మాత్రమే పోలీసుల బాధ్యత కాదని, నేరాలకు అవకాశం ఉన్న పరిస్థితులను ముందుగానే గుర్తించి వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం కూడా పోలీసింగ్‌లో కీలకమని అధికారులు భావిస్తున్నారు. ఈ దిశగా కారేపల్లి పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ముందస్తు




చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రజల నమ్మకమే పోలీస్ విధులకు బలం**

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వినడం, చట్టపరమైన పరిష్కారం చూపడం, అదే సమయంలో నేరాల విషయంలో కఠినంగా వ్యవహరించడం ద్వారా సీఐ నూనావత్ సాగర్ తన విధుల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. గురువుగా ఓర్పును.. పోలీసు అధికారిగా క్రమశిక్షణను మేళవిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నవీన్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి



**కారేపల్లి, ఆగస్టు 17(భద్రాద్రి న్యూస్ రాములు ):** మండలంలోని వెంకటయ్య తండాకు చెందిన సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్, సర్పంచ్ ఘల్లి కుమారుడు నవీన్ విధులు నిర్వహిస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం తీవ్ర విషాదకరమని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ అన్నారు. నవీన్ మృతితో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను సోమవారం ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ముందుగా నవీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నవీన్ మృతి కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనీషా లక్ష్మి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జగన్, సీనియర్ నాయకులు రవీందర్, వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, పేర్ని వెంకటేశ్వర్లు, అడపా పుల్లారావు, అడ్డగోడ ఐలయ్య, కృష్ణ, ఉద్ధమకారుడు, సోమందుల నాగరాజు, యువజన నాయకులు జడల కళ్యాణ్, రాజేష్, హరీష్, వెంకటేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైరాలో సాగునీరు విడుదలకై అఖిలపక్షం ఆధ్వర్యంలో మహాధర్నం

**- సాగునీరు విడుదల చేయాలని ఎస్పై పుష్పాల రామారావు కాళ్లు పట్టుకున్న వృద్ధ రైతు**

**- ఎట్టకేలకు సాగునీరు విడుదల చేసిన అధికారులు**

**వైరా, ఆగస్టు17, (భద్రాద్రి న్యూస్) :** వైరా నియోజకవర్గ పట్టణ పారుదల శాఖ కార్యాలయం సోమవారం రైతులు పెద్ద సంఖ్యలో అఖిలపక్షం ఆధ్వర్యంలో బి ఆర్ఎస్, సిపిఎం, మాస్ లైన్ ధర్నాలో పాల్గొని నినాదాలు చేయడం జరిగింది. వైరా రిజర్వాయర్ నుండి ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేసుకుంటూ ధర్నాలో కూర్చోవడం జరిగింది. నీటి పారుదల కార్యాలయానికి వస్తున్న డి. ఈ నాగ బ్రహ్మయ్యను రైతులు సాగునీరు అందించాలని కోరగా పై అధికారుల నుండి తమకు సాగునీరు విడుదల చేయాలని ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు దేవుని చెప్పటంతో రైతులు ఆగ్రాహించారు. అప్పటికే అక్కడే చేరుకున్న పుష్పాల రామారావు రైతులతో మాట్లాడతారని తెలిపి డి. ఈ నాగ బ్రహ్మయ్య కార్యాలయంలో తీసుకు వెళ్లారు. అనంతరం పలువురు అధికారులతో మాట్లాడి కొనసాధికారులు ఆదేశాల మేరకే సాగునీరు విడుదల చేస్తామని కలపటంతో రైతులు ధర్నా ను కొనసాగించారు. రైతులతో ఎస్పై పుష్పాలరామారావు మాట్లాడుతుండగా తల్లాడ మండలం , కుర్మవల్లి గ్రామానికి చెందిన బోడేపూడి మాధవరావు అనే వర్గ రైతుకు వైరా మండల లింగన్నపాలెం రెవెన్యూ పరిధిలో ఐదు ఎకరాల్లో ఒరిస్సాగు



చేశానని ఇప్పటికే ఎకరాకు 15000 ఖర్చు చేశారని, సాగునీరు విడుదల చేయకపోతే నాకు చావే శరణ్యం అని ఎలాగైనా సాగునీరు విడుదల చేయాలని ఎస్పై పుష్పాల రామారావు కాళ్ళపై వృద్ధ రైతు పడ్డాడు. ఎట్టకేలకు అధికారులతో మాట్లాడి న డి.ఈ నాగ బ్రహ్మయ్య పుష్పాల రామారావు సమక్షంలో అఖిలపక్ష నాయకులకు చర్చలు జరిపి తక్షణమే సాగునీటిని విడుదల చేసేందుకు అంగీకరించి అక్కడ ఉండి సుమారు నాలుగు అడుగులు మేర సాగునీటిని కాలం నుండి సుమారు నాలుగు అడుగుల మేర సాగునీటిని కుడి కాలం నుండి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు, బాణాల వెంకటేశ్వరరావు, సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్ర, మాశలై కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, షేక్ లాల్ మియా, అహ్మద్ శంకరా, సుధాకర్, మద్దెల రవి, అప్పం సురేష్, మరికంటి శివ ఎదునూరి శ్రీనివాస్, ఆదోని ప్రేమ్ కుమార్, వేముల శివకృష్ణ,





గుజ్జర్లపూడి దేవరాజ్, నాగేశ్వరరావు,ఓంకార్, రజిత, కోసూరి రామకృష్ణ, కిరణ్, మోదుగు పెద్ద వెంకటేశ్వర్లు,, వేల్పుల మంగయ్య, పఠాన్, కరిముల్లా, బట్టు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# కారేపల్లికి 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలి

**- హైస్కూల్, జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి**

**- ప్రజావాణిలో సీపీఐ(ఎం) నేతల విజ్ఞప్తి**

**కారేపల్లి, ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్ రాములు):** కారేపల్లి మండల ప్రజలకు మెరుగైన వైద్య, విద్యా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు




కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె. నరేంద్ర మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 41 పంచాయతీలు, 86 శివారు గ్రామాలు, సుమారు 70 వేల జనాభా ఉందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్య, వైద్యం, రవాణా, మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేసి 50 పడకల ఆసుపత్రిగా మార్చి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. మండలంలోని మరో ప్రాంతంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న మహిళా వైద్యురాలు, ఔషధ విక్రేత, ఆరోగ్య పర్యవేక్షకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలలకు వంట షెడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ, బీసీ వసతి గృహాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని అధికారులను కోరారు. మాణిక్యారం నుంచి మోట్లగూడెం వరకు కంకర వేసి అసంపూర్తిగా ఉన్న తారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని, మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వజ్జా మారావు, కొండబోయిన ఉమావతి, యనమనగండ్ల రవి, ముండ్ల ఏకాంబరం, కేసగాని ఉపేందర్, రేగళ్ల మంగయ్య, గంగా ధరణి, ఉపేందర్, భాగ వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**- షెడ్యూల్ ప్రాంత ఆదివాసీల భూములు, పట్టాలను పరిరక్షించాలి**

**- అటవీ హక్కుల చట్టం అమలు చేయాలి.. పీసా చట్టానికి పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలి**

**- ఆదివాసీల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ (+ూా) మహా పాదయాత్ర**

**చర్ల, ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్):** షెడ్యూల్ ప్రాంతాల్లో తరతరాలుగా ఆదివాసీలు సాగు చేసుకుంటూ జీవిస్తున్న భూములకు పూర్తి రక్షణ కల్పించాలని, ఆదివాసీల హక్కులను పరిరక్షించే చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గోండ్వానా సంక్షేమ పరిషత్ (GSP) ఆధ్వర్యంలో మహా పాదయాత్ర చేపట్టారు. ఆదివాసీల భూములు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పాదయాత్రలో పాల్గొన్న నాయకులు, ఆదివాసీలు డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల భూములకు ప్రత్యేక రక్షణ కల్పించేందుకు ఉన్న 1/70 చట్టాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని వారు కోరారు. ఆదివాసీలకు చెందిన భూములు ఇతరుల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడంతో పాటు, ఇప్పటికే అన్యాక్రాంతమైన భూములను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుని తిరిగి ఆదివాసీలకు అందించాలని డిమాండ్ చేశారు.

**ఆదివాసీల పట్టాలకు రక్షణ కల్పించాలి**

ఆదివాసీ రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలు, సాగు హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని GSP నాయకులు పేర్కొన్నారు. భూముల విషయంలో తలెత్తుతున్న వివాదాలను పరిష్కరించి, ఆదివాసీ రైతులకు న్యాయం చేయాలని కోరారు. భూముల రికార్డులను పారదర్శకంగా పరిశీలించి, అక్రమంగా జరిగిన భూ బదలాయింపులపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

**అటవీ హక్కుల చట్టం అమలు చేయాలి**

అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా జీవిస్తూ, అటవీ భూములపై ఆధారపడుతున్న ఆదివాసీలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని నాయకులు అన్నారు. లిఅటవీ హక్కుల చట్టం (FRA)లిను పూర్తిస్థాయిలో అమలు చేసి, అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి హక్కు పత్రాలు అందించాలని కోరారు. అటవీ హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**పీసా చట్టానికి పూర్తి స్థాయిలో అమలు**

ఆదివాసీ ప్రాంతాల్లో గ్రామసభలకు ఉన్న చట్టబద్ధమైన అధికారాలను కాపాడాలని, పీసా చట్టాన్ని (ూజుూా) పటిష్టంగా అమలు చేయాలని GSP నాయకులు డిమాండ్ చేశారు. గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యత కల్పించి, ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, సహజ వనరుల వినియోగం తదితర అంశాల్లో స్థానిక ఆదివాసీల అభిప్రాయాలను గౌరవించాలని అన్నారు.

ఆదివాసీల భూములు, అడవులు, సహజ వనరులపై వారి




హక్కులను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని GSP నాయకులు స్పష్టం చేశారు. చట్టాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

**హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తాం**

ఆదివాసీల హక్కులను హరించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, 1/70, పీసా, అటవీ హక్కుల చట్టాల అమలులో లోపాలు ఉంటే వాటిపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని GSP నాయకులు తెలిపారు. ఆదివాసీల భూములు, హక్కులు, జీవనోపాధిని కాపాడేందుకు అన్ని వర్గాల ప్రజలు తమకు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. మహా పాదయాత్రలో GSP నాయకులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, స్థానిక ఆదివాసీలు, యువత, మహిళలు తదితరులు పాల్గొని ఆదివాసీల హక్కుల పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను వెంటనే అమలు చేయాలి

**ఆడబిడ్డలకు మేనమామలా అండగా నిలిచిన కేసీఆర్: మెచ్చా**



**భద్రాద్రి న్యూస్, ఆగస్టు 17:** కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల రెవెన్యూ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ.. ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేందుకు కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి ఎంతోమంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన తులం బంగారం హామీని అమలు చేయకుండా, ఇప్పటికే ఉన్న పథకాలను కూడా ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని, తులం బంగారం హామీని ఎప్పుడు అమలు చేస్తారో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డ రమేష్, దారా మల్లిఖార్జునరావు, గాజుబోయిన యేసుబాబు, రావుల శ్రీనివాసరావు, తుమ్మల లక్ష్మణరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ల రద్దుకు కాంగ్రెస్ కుట్ర తిప్పి కొట్టాలి

**- మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిరసన భారత రాష్ట్ర సమితి**

**కామేపల్లి,ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్):** రాష్ట్రంలోని పేద ప్రజల కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్న "కల్యాణ లక్ష్మి "షాదీ ముబారక్" పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం లోపభూయిష్టమైన, నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని భారత రాష్ట్ర సమితి నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఉన్నత న్యాయస్థానంలో సవాలును ఎదుర్కొంటున్న ఈ పథకాల విషయమై ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే సమాధాన పత్రం (కౌంటర్ పిటిషన్) సమర్పించకుండా జాప్యం చేస్తోందని, ఆ విధంగా పథకాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆ కుట్రకు తిప్పి కొట్టాలని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కామేపల్లి మండల తాహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం భారీ నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

?భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు, ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు, నియోజకవర్గ పార్టీ ఇంఛార్జ్ శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య,సామ మోహన్ రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాస్,కాట్రాల రాంబాబు, వడియాల కృష్ణారెడ్డి,మూడ్ కృష్ణ ప్రసాద్, బోడేపూడి వీర ప్రతాప్ తదితర ముఖ్య నాయకులు మాట్లాడారు.

**- న్యాయస్థానంలో నిర్లక్ష్యం వెనుక కుట్ర**

కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలపై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరుగుతున్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు తన వైఖరిని స్పష్టం చేస్తూ సమాధానం దాఖలు చేయకపోవడం దారుణమని నాయకులు మండిపడ్డారు. న్యాయస్థానం ఇచ్చే ఉత్తర్వులను సాకుగా చూపి పేదింటి ఆడబిడ్డల భరోసాను ఎత్తివేసేందుకు ప్రభుత్వం పన్నాగం పన్నుతోందని విమర్శించారు. అధికారంలోకి వస్తే లక్ష నూట పదహారు రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్,ఇప్పుడు ఆ హామీని విస్మరించడమే కాకుండా,ఉన్న పథకానికే మంగళం పాడేందుకు సిద్ధమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- కేసీఆర్ పాలనలోనే సంక్షేమం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 అక్టోబర్ 2న ఏభై ఒక్క వేల రూపాయలతో ఈ పథకాన్ని ప్రారంభించి,ఆ తర్వాత ఆర్థిక సాయాన్ని లక్ష నూట పదహారు రూపాయలకు పెంచారని గుర్తుచేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో లక్షలాది మంది పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా లభించిందని తెలిపారు.



**ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజం ఎత్తారు**

?కాంగ్రెస్ పాలనలో రైతులకు లభించాల్సిన సంక్షేమం దూరమైందని,రైతు బంధు,రైతు బీమా పథకాలను నిలిపివేసి రైతాంగాన్ని గోస పెడుతున్నారని దుయ్యబట్టారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలు కాంగ్రెస్ పాలనపై తీవ్ర విసుగు చెందారని తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

?ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు సర్పంచులు నాగమణి,కిషన్, గడ్డం వెంకటేశ్వర్లు, మన్నెం వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు,షేక్ నాగులు మీరా, కొనకంచి శంకర్, ముత్యబోయిన



రామ్మూర్తి,ఆదూరి ప్రసాద్,చిప్పలపల్లి శ్రీనివాసరావు, మంచాల వెంకన్న, తాటిపల్లి నరసింహారావు, మంద రాజు,పాలెం మధు,బానోత్ రవి, లాకావత్ బీమా తదితరులు, పార్టీ శ్రేణులు పెద్ద అతిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ లో గంజాయి ముఠా గుట్టు రట్టు



**కోదాడ, ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్):** గంజాయి విక్రయించేందుకు సిద్ధమవుతున్న నిందితులను కోదాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం కోదాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. కోదాడ, మేళ్లచెర్వు ప్రాంతాలకు చెందిన కొడారి సైదులు, పసుపులేటి వెంకటేష్, చిన్నపంగు నవీన్, షేక్ ఫయాజ్ బాబా, షేక్ రేహాన్, కొండా నిఖిల్, షేక్ వాజిద్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తులు కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం శివారులోని మామిడి తోట వద్దకు నాలుగు ద్విచక్ర వాహనాలపై చేరుకున్నారు. వారు బ్యాగులో గంజాయి తీసుకువచ్చి, దానిని చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయించే విషయంపై చర్చిస్తున్న సమయంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పోలీసులను గమనించిన ముగ్గురు నిందితులు అక్కడి నుంచి పరారైనట్లు పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి 1.2 కిలోల గంజాయి, ప్యాకింగ్‌కు ఉపయోగించే సామగ్రి, నాలుగు ద్విచక్ర వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్ర--ఒడిశా సరిహద్దు ప్రాంతానికి వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి, చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి కోదాడ, మేళ్లచెర్వు పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, అరెస్టు చేసిన వారిని న్యాయస్థానంలో హాజరుపరుస్తామని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# ప్రజావాణిలో పాల్గొన్న రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి



**కామేపల్లి,ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్):-** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని స్థానిక కామేపల్లి మండల కేంద్ర కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

?ఈ సందర్భంగా మండల సర్పంచులు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ధైర్యంగా మండల కార్యాలయానికి వచ్చి సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గింజల నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని రమేష్. మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యమయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ వేణు, కామేపల్లి, కొత్త లింగాల పాత లింగాల గ్రామాల కమిటీ నాయకులు, ప్రజాప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 'ప్రజావాణి' తొలిరోజు సోమవారం ప్రారంభం

*- మండల అభివృద్ధి అధికారి ధారావత్ సోమ్లాల్*



**కామేపల్లి,ఆగస్టు 17, (భద్రాద్రి న్యూస్):-** కామేపల్లి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమైంది. మొదటి రోజు నిర్వహించిన ఈ కార్యక్రమానికి శాఖల వారీగా 17 మంది మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ప్రజా సమస్యలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం 4 వినతి పత్రాలు అందాయి. ?అందిన దరఖాస్తులను పరిశీలించి,వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ధరావత్ సోమ్లాల్ తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని ద్వారా ప్రజలు అందరూ తమ సమస్యలను వివిధ శాఖల అధికారుల ద్వారా ఉపయోగించుకోవాలని.ప్రత్యేకంగా ప్రజలకు సంబంధించిన దరఖాస్తులను తీసుకొని పై ఉన్నంత జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుని ప్రజలకు జవాబుదారి తనంగా ఉంటామని వారు ప్రత్యేకంగా సూచించారు

# చెట్టు ఉరి వేసుకొని యువకుడి మృతి

**- గోవింద్రాల గ్రామవాసి యువకుడు లావుడ్యా రవికుమార్**

**- అక్రమ సంబంధం నిండు ప్రాణం తీసింది**



**కామేపల్లి,ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్):** కళకళలాడుతూ పిల్లాపాపలతో సజావుగా సాగుతున్న సంసార కుటుంబంలో అక్రమ సంబంధం ఓ యువకుడి నిండు ప్రాణం తీసింది?. మృతుడి భార్య పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కామేపల్లి మండలం పరిధి లోని గోవింద్రాల గ్రామానికి చెందిన లావుడ్యా రవికుమార్ (35)అదే గ్రామానికి చెందిన సంధ్యతో 15 ఏళ్ల క్రితం వివాహమైంది.వీరికి 10 ఏళ్ల వయస్సున్న బాబు,పాప సంతానం ఉన్నారు. కుటుంబం సజాగా సాగుతున్న తరుణంలో గత నాలుగు ఏళ్ళ క్రితం రవికుమార్ కు అదే గ్రామానికి చెందిన అజ్మీర నాగమణి తో పరిచయం ఏర్పడి, వివాహేతర సంబంధానికి దారితీసిందని ఈ క్రమంలో రవికుమార్ తన భార్యా పిల్లలను తరచుగా పట్టించుకోకుండా నాగమణి తో ఎక్కువ సమయం గడుపుతున్నాడు. సోమవారం ?ఉదయం పనికి వెళుతున్నానని రవికుమార్ తన భార్యతో చెప్పి నాగమణి ని తన బైక్ పై ఎక్కించుకొని కామేపల్లి శివారులోని సుబాబుల్ తోటకి వెళ్లారు.?మధ్యాహ్నం దాదాపు 1:00 గంట సమయంలో రవికుమార్–నాగమణి మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగినట్లు చుట్టుపక్కల గొర్రెల కాపరులు తెలిసిందని ఆ తర్వాత రవికుమార్ చెట్టుకు టవల్ తో ఉరి వేసుకొని చనిపోయాడని విషయం తెలిసిన కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్ళారని మృతుడు రవికుమార్ భార్య సంధ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఈమేరకు ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు .

# వన్యప్రాణుల అక్రమ వేటగాళ్లను కఠినంగా శిక్షించాలి

- ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ నాయక్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి
- కారేపల్లి మండల మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్ పరామర్శించిన ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించిన
- జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి సభ్యుడు మల్లి బాబు యాదవ్
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు
- జిల్లా కార్యదర్శి ఎస్.కె పత్తే మహమ్మద్
- ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబురు నాయక్
- సొసైటీ చైర్మన్లు వీరభద్రం హనుమంతరావు

**కామేపల్లి,ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్):-** అడవి జంతువులను వేటాడటానికి అక్రమంగా వేటగాళ్లు విద్యుత్తు ఉచ్చులకు జంతువులతో పాటు సాధారణ పశువులు మనుషులు ఫారెస్ట్ బీట్ అధికారులు బలి అవుతున్నారు. వారి ఆగడాలకు అంతులేకుండా పోయింది.దీనిలో భాగంగా ఇటీవల కారేపల్లి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బానోతు దేవ్లా నాయక్ కుమారుడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ నాయక్ కర్తవ్య నిర్వహణలో భాగంగా ఫారెస్ట్ లో అక్రమంగా వేసిన విద్యుత్ తీగల కు తగిలి దారుణంగా మృతి చెందారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు, పుచ్చకాయల వీరభద్రం. కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్ తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించి నవీన్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి అక్రమ వేటగాళ్లను,ఎంతటి వారైనా ఉపేక్షించకుండా భవిష్యత్తులో ఇలాంటి అధికారులను పోగొట్టుకోకుండా ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని,



వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కుటుంబానికి మేము వెన్నుదన్నుగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య, ముత్యాల సత్యనారాయణ ఉన్నం వీరేందర్ రావూరి శ్రీనివాస్, ఏపూరి మల్లికార్జున్ దేగల ఉపేందర్ లక్ష్మణ్,గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన మండల జర్నలిస్టులకు అందరికీ ఉచితంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**- మొదటి రోజు ప్రజావాణిలో ఎంపీడీవోకి వినతి**

**- పత్రం అందించిన జర్నలిస్ట్ సంఘం సభ్యులు నాయకులు చినుముల రమేష్**

**కామేపల్లి,ఆగస్టు 17 (భద్రాద్రి న్యూస్):-** కామేపల్లి మండలంలో అనేక సమస్యలతో సతమత అవుతున్న ఇటు ప్రజల సమస్యలు అటు అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఇటు ప్రభుత్వానికి అనుసందనంగా మధ్యలో ఉంటూ మేమున్నామంటూ ఎన్ని ఆటుపోట్లు వచ్చిన సమస్యను వెలికి తీసి చేరవేసే ఏకైక వ్యక్తులు జర్నలిస్టులు ఇలాంటి తరుణంలో వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన హామీలను నెరవేర్చాలని తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం అందించారు సోమవారం జర్నలిస్టుల సంఘం నాయకులు చినుముల రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మనీ తమకు వెంటనే ప్రభుత్వం నుండి ఇళ్ల స్థలాలు కేటాయించి, పట్టాలు మంజూరు చేయాలని కామేపల్లి మండల జర్నలిస్టులు 'ప్రజావాణి'లో స్థానిక ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు. దశాబ్దాలుగా మండలంలో జర్నలిస్టులుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్నామని తెలిపారు. రాత్రింబవళ్లు శ్రమిస్తూ ఊరి ప్రగతికి బాటలు వేస్తున్న తమ బతుకులకు మాత్రం సొంత నీడ కరువైందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక ఇబ్బందుల వలన సొంతంగా స్థలాలు కొనుగోలు చేయలేకపోతున్నామని వివరించారు. ?ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఉచితంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని, గృహ నిర్మాణం కు నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో



పోరాటాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కె.రాములు,ఎస్.కె.ఇబ్రహీం, తెల్లబోయిన రాము.బి వెంకటేశ్వర్లు,బి.గురుమూర్తి రాయల బిక్షమయ్య, కొమ్మినేని శివ. గుండ్ల సుధాకర్.కొర్ర గోపి.సిహెచ్. శ్రీనివాస్ సిహెచ్ రమేష్,మేకల మల్లికార్జునరావు ఐ.చంద్రశేఖర్,బి. మంగ్యాజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకంపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

**- బొల్లం మల్లయ్య యాదవ్**

**- మాజీ శాసనసభ్యులు, కోదాడ నియోజకవర్గం**

**కోదాడ, ఆగస్టు 17(భద్రాద్రి న్యూస్):**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పేద ఆడబిడ్డలతో కలిసి కలెక్టర్ గారిని కలిశారు. ఈ సందర్భంగా పథకం కింద పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన తులం బంగారం హామీని అమలు చేయాలని కోరుతూ నిరసనపూర్వక వినతిపత్రాన్ని సమర్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేద కుటుంబాలకు అండగా నిలిచింది. అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి కాలయాపన లేకుండా ?1,00,116 ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు భరోసా కల్పించింది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు పాత ఆర్థిక సహాయానికి అదనంగా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ అమలుకు నోచుకోకపోగా, గతంలో అందుతున్న ?1,00,116 సహాయం కోసం కూడా అనేక మంది లబ్ధిదారులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెళ్లిళ్లు పూర్తయి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలు అప్పులు చేసి వివాహ ఖర్చులు భరించాల్సి వస్తోంది. ప్రభుత్వ సహాయం అందడంలో జరుగుతున్న జాప్యం కారణంగా ఆ కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. పథకానికి సంబంధించిన న్యాయపరమైన అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు నిధులు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కోర్టు వ్యవహారాలను సాకుగా చూపి పేద కుటుంబాలకు అందాల్సిన సంక్షేమ సహాయాన్ని నిలిపివేయడం సమర్థనీయం కాదనే విషయాన్ని వినతిపత్రంలో ప్రస్తావించారు.





**ప్రధాన డిమాండ్లు**

- గత రెండున్నర ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల ?1,00,116 బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి లబ్ధిదారురాలికి తులం బంగారం అందించాలి.
- పెండింగ్ దరఖాస్తుల స్థితి, చెల్లింపుల వివరాలను లబ్ధిదారులకు స్పష్టంగా తెలియజేయాలి.
- పథకం అమలుకు సంబంధించిన చట్టపరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.
- లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ఉండాల్సిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని రాజకీయాలు, సాంకేతిక కారణాలు, కోర్టు వ్యవహారాల పేరుతో నిలిపివేయకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంతో పాటు, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి గతంలో అందాల్సిన ఆర్థిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో పేద ఆడబిడ్డల హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన పోరాటం కొనసాగిస్తామని బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.

# వ్యామసాని జనార్దన్ పుట్టినరోజున సేవా కానుకగా ఆర్.ఓ. మినరల్ వాటర్ ప్లాంట్

**- సేవే నిజమైన సంబరంగా భావించే వాసవి క్లబ్ ఆఫీసర్ వ్యామసాని జనార్దన్**

**ఇల్లందు,ఆగస్టు 17 (భద్రాద్రిన్యూస్ ):**

ఇల్లందు గోవింద్ సెంటర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినులకు వ్యాసరచన, డ్రాయింగ్, డిబేట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి.ఎన్. కేసీజీఫ్ వ్యామసాని జనార్దన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో మంచినీటి సమస్య ఉందని వారు తెలియజేయగా, "మంచినీటి సమస్య గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు... నేను ఉన్నాను. తప్పకుండా పరిష్కరిస్తాను" అంటూ వ్యామసాని జనార్దన్ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తన పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం ఆర్.ఓ. మినరల్ వాటర్ ప్లాంట్‌ను సేవా కానుకగా ఏర్పాటు చేయించేందుకు ముందుకు వచ్చారు. సాధారణంగా పుట్టినరోజులను వ్యక్తిగత వేడుకలు, ఆర్భాటాలతో జరుపుకోవడం సహజం. కానీ తన పుట్టినరోజును ఇతరులకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా మార్చుకోవడం వ్యామసాని జనార్దన్ గారి ప్రత్యేకత. తన ఆనందాన్ని వందలాది మంది విద్యార్థుల ఆనందంగా మార్చాలనే ఆలోచనతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయం. "మన పుట్టినరోజున మన కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి కంటే, మన వల్ల మరొకరి జీవితంలో ఉపయోగం కలిగించే పని చేయడమే నిజమైన ఆనందం" అనే సేవా స్ఫూర్తికి ఈ కార్యక్రమం చక్కటి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ పాఠశాలలో గతంలో తమ సోదరీమణులు కూడా చదువుకున్నారనే అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, విద్యార్థుల దాహాన్ని తీర్చేందుకు వాటర్ ప్లాంట్‌ను అందించడం ద్వారా తన విద్యాసంస్థతో ఉన్న అనుబంధాన్ని ఒక గొప్ప సేవా కార్యక్రమంగా మలిచారు. ప్రతిరోజూ పాఠశాలకు వచ్చే వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వచ్ఛమైన తాగునీటిని పొందేలా ఈ ప్లాంట్ ఉపయోగపడనుంది. అందువల్ల ఇది కేవలం ఒక ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ మాత్రమే కాదు... విద్యార్థుల ఆరోగ్యం, సౌకర్యం, భవిష్యత్తు పట్ల ఉన్న బాధ్యతకు ప్రతీక. అంతేకాకుండా, గత నెలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డాన్ టూ డస్క్" కార్యక్రమంలో సింగరేణి హైస్కూల్ సిబ్బంది సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు చేయాలనీ కోరగా కోరిన వెంటనే స్పందించిన వ్యామసాని జనార్దన్ గారు నేను ఇదే స్కూల్ లో చదువుకున్నాను తప్పకుండా గుడి ల ఏర్పాటు చేసి సరస్వతి విగ్రహం పెట్టిస్తానని హామీ ఇచ్చి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. అవసరం ఉన్న చోట స్పందించడం... ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం... తన సంతోషాన్ని సమాజంతో పంచుకోవడం... ఇదే వ్యామసాని జనార్దన్ సేవా తత్వానికి నిదర్శనం. పుట్టినరోజు అంటే కేవలం వేడుక కాదు... ఒక మంచి పనికి శ్రీకారం చుట్టే రోజు అనే సందేశాన్ని అందిస్తూ, తన పుట్టినరోజును సేవా దినోత్సవంగా మార్చుకున్న వ్యామసాని జనార్దన్ సేవా కార్యక్రమం మరెందరికో స్ఫూర్తిగా నిలవనుంది. విద్యార్థుల దాహాన్ని తీర్చే ఈ ఆర్.ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా ఆయన అందించిన సేవ అనేక సంవత్సరాల పాటు కొనసాగుతూ, వందలాది మంది విద్యార్థుల జీవితాల్లో ఆయన పుట్టినరోజు జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలపనుంది.



# కేటిదొడ్డి ప్రజావాణిలో 3, ధరూర్‌లో 4 ఫిర్యాదుల స్వీకరణ







**గద్వాల ,ఆగస్టు17:**

కేటిదొడ్డి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన ఈ కార్యక్రమం ఎంపీడీవో రమణరావు పర్యవేక్షణలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తహసీల్దార్ కరుణాకర్ ఎస్ఐ పి.శ్రీనివాసులు, ఎంపీఓ రామన్ గౌడ్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుండి మూడు ఫిర్యాదులు అందాయని ఎంపిడిఓ రమణారావు తెలిపారు. ధరూర్ ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కృష్ణమోహన్ పర్యవేక్షణలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 4ఫిర్యాదులు అందాయని ఎంపిడిఓ కృష్ణమోహన్ తెలిపారు.ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత శాఖలకు పంపినట్లు అధికారులు తెలిపారు.

# ఘనంగా నాగ పంచమి వేడుకలు

**గద్వాల ,ఆగస్టు17:**



నాగ పంచమిని పురస్కరించుకొని పలుదేవాలయాల వద్ద భక్తు ల రద్దీ అధికంగా కనిపించింది. పంచమి రోజు శివునికి రుద్రాభిషేకం నిర్వహిం చడంతో పాటు నాగదోషం ఉన్న వారు నాగులకు పాలు పోయడం, రాహువు దోషం ఉన్న వారు నాగులను పూజిస్తే దోషం నివారణ అవుతుందని భక్తుల నమ్మకం. ముఖ్యంగా నాగుల చవితి, పంచమి రోజు నాగులకు అభిషేకం చేసి అలంకరించి పాలు పోసి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ. పంచమిని పురస్కరించుకొని సోమవారం గద్వాలలోని పలుదేవాలయాల వద్ద అశ్వర్థకట్ట, నాగదేవతల కట్టలకు భక్తులు పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఇంటికి వచ్చే సోదరుల ఆరోగ్యం, ఐశర్యం, వృద్ధి కావాలని కోరుతూ భక్తితో పూజలు నిర్వహించారు.

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న అంజయ్య నగర్ డివిజన్



నాయకులు ఆంజనేయులు సాగర్ తో పాటు బస్తీ వాసులు..

# బస్తీ వాసుల ప్రాణాలతో చెలగాటం వద్దు.. తక్షణమే దోమలను నివారించండి!

**అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, పీజేఆర్ నగర్, గుల్షన్ నగర్‌లలో రోజురోజుకూ పెరుగుతున్న దోమల బెడద**

**డెంగ్యూ, మలేరియా బారిన పడి విలవిలలాడుతున్న ప్రజలు**

**'ప్రజావాణి'లో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌లకు వినతిపత్రం సమర్పించిన ఆంజనేయులు సాగర్**

**వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారుల హామీ**

**శేరిలింగంపల్లి : ఆగష్టు 17,:**

అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో వర్షాకాలం నేపథ్యంలో మురుగునీరు నిలిచిపోయి, దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. దోమల నివారణకు ఎంటమాలజీ విభాగ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా అంజనేయులు సాగర్ ఆధ్వర్యంలో బస్తీ వాసుల సమస్యలపై జిహెచ్ఎంసి అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణలను కలిసి వినతిపత్రం అందజేశారు.

**స్తంభించిన డ్రైనేజీ పైపులైన్లు విలవిలలాడుతున్న బస్తీలు**

ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, పీజేఆర్ నగర్, గుల్షన్ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు రోడ్లపైనే నిలిచిపోవడంతో దోమలకు నిలయాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన పారిశుధ్య నిర్వహణ లేకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారని తెలిపారు. పారిశుధ్య సిబ్బంది క్రమం తప్పకుండా చెత్తను తొలగించకపోవడం, ఎంటమాలజీ విభాగం ఫాగింగ్ చేపట్టకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు.

**అధికారుల హామీ చర్యలకు ఆదేశాలు**

విభాగాల అధికారుల అలసత్వం వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆంజనేయులు సాగర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అదనపు కమిషనర్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ వెంటనే ఎంటమాలజీ అధికారులను సమన్వయం చేసి, సమస్య తీవ్రత ఉన్న బస్తీలలో అత్యవసరంగా యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ

# ప్రజావాణికి(136)ఫిర్యాదులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఆగస్టు17:**



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుండి సమస్యలు వింటున్న అధికారులు

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (136) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవి కి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ శారద దేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--60, ఇతర శాఖలు -76, మొత్తం దరఖస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉడిపి, పాలిమర్ మఠం పీఠాధిపతులచే జంట నాగులకు ప్రత్యేక అభిషేక పూజలు

**పెద్ద చింతరేవులలో భక్తులచే నాగపంచమి పూజలు....**

**ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు...**

**గద్వాల ,ఆగస్టు17:**



జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో 18 వ శతాబ్దం నాటి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జంటనాగులకు ఉడిపి పాలిమర్ మఠం పీఠాధిపతులు శ్రావణ సోమవారము నాగ పంచమి సందర్భంగా ప్రత్యేకంగా అభిషేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. నాగ పంచమి రోజు జంట నాగులకు పూజించిన, అభిషేకించిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కృప కటాక్షం వారి కుటుంబం పై ఉంటుందని అన్నారు. పాలిమర్ పీఠాధిపతులు శ్రీ 1008 విద్యాదిశ శ్రీపాదుల వారు, శ్రీ1008 విద్యా రాజేశ్వర శ్రీపాదుల వారు శ్రావణ సోమవారం నాడు మూలవిరాట్ శ్రీ ఆంజనేయ స్వామి వారికి సంస్థాన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో జంట నాగుల స్వామి వారికి ప్రత్యేకంగా పంచామృత, విశేష సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు శాస్త్రోక్తంగా చేశారు.జంట నాగుల స్వామివారిని పూజించిన అభిషేకించిన భక్తులకు విశేష విజ్ఞాన కలిగిన సుపుత్ర సంతానం,అష్ట ఐశ్వర్యాలు, జ్ఞానం,కీర్తి ప్రాప్తిస్తుందని అన్నారు. పెద్ద చింతరేవుల అన్న ప్రసాద ట్రస్ట్ వారిచే పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆద్య వామనచారి, ఆద్య కిష్టాచారి,ఆద్య మద్వాచారి, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మహా పరుగు కోసం అధికారులతో సమావేశమైన సీపీ ఇతర అధికారులు..

# రన్ సైబర్... రన్! హైదరాబాదీల మహా పరుగుకు 'సైబరాబాద్' మార్గదర్శి!

**ఆగస్టు 29, 30 తేదీల్లో 'ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్'.. సరికొత్త అనుభూతికి నగరం సిద్ధం**

**30 వేల మంది రన్నర్లు.. 65 షటిల్ బస్సులు.. పటిష్టమైన ట్రాఫిక్, భద్రతా చర్యలు**

**కమిషనర్ ఎం.రమేష్ నేతృత్వంలో అధికారుల ఉన్నత స్థాయి సమీక్ష**

**శేరిలింగంపల్లి : ఆగస్టు 17, :**

భాగ్యనగర క్రీడా రంగానికి తలమానికమైన 'ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్' కు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ సర్వం సిద్ధం చేస్తోంది. ఈ నెల 29, 30 తేదీల్లో అత్యంత వైభవంగా జరగనున్న ఈ రన్నింగ్ ఈవెంట్ నిర్వహణ ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై సైబరాబాద్ సీపీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రాఫిక్ జాయింట్ సీపీ సున్ ప్రీత్ సింగ్, సీఎమ్‌సీ, టీజీఐఐసీ, హైదరాబాద్ రన్నర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ మారథాన్‌లో దాదాపు 30 వేల మంది రన్నర్లు పాల్గొంటారని అంచనా ప్రధాన ఈవెంట్లు ఆగస్టు 30న ఉదయం 4:30 గంటలకు పీపుల్స్ ప్లాజా వద్ద ప్రారంభమై, కేబుల్ బ్రిడ్జి మీదుగా సైబరాబాద్ పరిధిలోకి ప్రవేశించి ఉదయం 10:00 గంటలకు గచ్చిబౌలి జీఎమ్‌సీ బాలయోగి స్టేడియంలో ముగుస్తాయి.

**రేస్ షెడ్యూల్ విశేషాలు:**

ఆగస్టు 29 శనివారం హెచ్ఐసీసీ వద్ద ఉదయం 6:30 గంటలకు దివ్యాంగుల రేసుతో పాటు 5 కే రన్ ప్రారంభమవుతుంది. సుమారు 6 వేల మంది పాల్గొనే ఈ రన్ బయోడైవర్సిటీ మీదుగా గచ్చిబౌలి వద్ద ముగుస్తుంది.ఆగస్టు 30 ఆదివారంఫుల్ మారథాన్ 42 కే ఉదయం 04:30 గంటలకు పీపుల్స్ ప్లాజాలో ప్రారంభమై నెక్లెస్ రోడ్, రాజ్ భవన్ రోడ్, జూబ్లీ చెక్ పోస్ట్, రోడ్ నెం 45, షేక్‌పేట్, నార్సింగి, ఓఆర్ఆర్ జంక్షన్, బయోడైవర్సిటీ మీదుగా గచ్చిబౌలి స్టేడియం చేరుకుంటుంది.హాఫ్ మారథాన్ 21కే నెక్లెస్ రోడ్, స్టేడియం లూప్‌లు మినహాయించి ఫుల్ మారథాన్ మార్గంలోనే సాగి గచ్చిబౌలిలో ముగుస్తుంది.10 కే రన్ ఉదయం 07:30 గంటలకు హైటెక్ సిటీలో ప్రారంభమై లేమన్ ట్రీ జంక్షన్, బయోడైవర్సిటీ మీదుగా గచ్చిబౌలి స్టేడియం చేరుకుంటుంది.లిఅడ్డంకులు లేకుండా పరుగు ప్రత్యేక నిబంధనలు

**'సెల్ఫీ' వేళ కేర్‌ఫుల్**

ఫ్లైఓవర్లు, వ్యూ పాయింట్ల వద్ద సెల్ఫీల కోసం ఆగిపోతే తోటి రన్నర్లకు ఇబ్బంది కలుగుతుంది. మార్గమధ్యంలో క్రమశిక్షణ పాటించేలా మార్షల్స్ పర్యవేక్షిస్తారు.

రన్నర్ల కోసం 65 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రన్నర్లను దించేందుకు 'బోర్డర్స్ పార్కింగ్' జోన్లను నిర్దేశించారు. రేస్ జరిగే మార్గాల్లో ఓలా, ఉబర్, రాపిడో, జొమాటో, స్విగ్గీ వంటి యాప్ ఆధారిత వాహనాల రాకపోకలను గచ్చిబౌలి స్టేడియం ముగింపు పాయింట్ వరకు పూర్తిగా నిరోధించారు.

రోడ్ల పునరుద్ధరణ: పరుగుకు ఇబ్బంది కలగకుండా రోడ్లపై గుంతలను పూడ్చడం, రన్నర్లు పడిపోకుండా తాగునీటి పాకెట్లు, ఎనర్జీ జెల్ కవర్లను ఎప్పటికప్పుడు తొలగించేందుకు పారిశుధ్య చర్యలు చేపడుతున్నారు. రన్నర్లు దాటిపోయిన మార్గాల్లో భద్రతా వాహనాల పర్యవేక్షణ అనంతరం రోడ్లను వెంటవెంటే సాధారణ ట్రాఫిక్ కోసం పునరుద్ధరిస్తారు. ఈ మొత్తం ఈవెంట్‌ను 'సైబరాబాద్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, అత్యవసర సమయాల్లో తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

# ఇల్లందు బాలికల పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ పోటీలు

**- మొట్టమొదటి సారి వాసవి క్లబ్ పార్టిసిపేటెడ్ సర్టిఫికెట్స్**

**- విద్యార్థులకు బహుమతులు -- ప్రతిభకు ప్రోత్సాహం**



**ఇల్లందు టౌన్ ,ఆగస్టు 17( భద్రాద్రిన్యూస్ ):-**

: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వాసవి క్లబ్ ఇల్లందు, వనితా క్రౌన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ మరియు డిబేట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 40 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్, నోట్‌బుక్, పెన్ అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి వాసవి క్లబ్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్, నోట్‌బుక్, పెన్ అందించి ప్రోత్సహించారు.

గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఇద్దరు విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా జోన్ ఛైర్పర్సన్ బోనగిరి రవి కిరణ్ మాట్లాడుతూ గత సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల కంటే మరింత మెరుగైన మార్కులు సాధించి పాఠశాలకు, ఇల్లందు పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. దేశభక్తి, సేవా భావాన్ని చిన్నారుల్లో పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో ఎంతో మంచి ప్రతిభ కనబరిచారని అభినందించారు. కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు వాసవి క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కటకం సత్యేంద్ర కుమార్ , వనితా క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య , ప్రధాన కార్యదర్శి తీర్ధాల నాగరాజు , కోశాధికారి బోనగిరి రమేష్ , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వ్యామసాని జనార్దన్ , జోన్ ఛైర్పర్సన్ బోనగిరి రవి కిరణ్ , డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ జొన్నల ఉపేంద్రనాథ్ గుప్తా , వనితా క్రౌన్ వాలంటీర్లు ప్రొద్దుటూరి సుమశ్రీ , కటకం ప్రణవి , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచే పథకాలను కొనసాగించాలి : నామ



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 17 (భద్రాద్రిన్యూస్ ):**
కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోందని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో నాడు కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకాలు వేలాది కుటుంబాలకు ఎంతో ఉపయోగపడ్డాయని గుర్తుచేశారు. హైకోర్టులో ఈ పథకాలపై విచారణ జరుగుతున్న సమయంలో ప్రభుత్వం తగిన విధంగా స్పందించి, పథకాల ప్రయోజనాలు అర్హులైన కుటుంబాలకు అందేలా న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పేద కుటుంబాలు నష్టపోయే పరిస్థితి రావద్దని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుంటే.. కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ హామీ అమలుపై స్పష్టత లేకుండా పోయిందని నామ విమర్శించారు. పేదల పెళ్లిళ్ల విషయంలో రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని నామ డిమాండ్ చేశారు. ఈ పథకాల అమలుపై నెలకొన్న అనిశ్చితికి తెరదించి, పేద కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని స్పష్టం చేశారు.

# మారుపేర్ల సమస్యను పరిష్కరించాల్సిందే

**- సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం**

**- అలియాస్ పేర్ల సమస్య పరిష్కారానికి కమిటీ**

**- నెల రోజుల్లో సమస్యకు శాశ్వత పరిష్కారం**

**- డిస్మిస్ కార్మికులకు కూడా న్యాయం చేయండి**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- కార్మికుల వారసుల దీక్షల విరమణ**



**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 17(భద్రాద్రి న్యూస్):** సింగరేణి సంస్థలో మారుపేర్లతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించేందుకు యాజమాన్యం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని ఈ నిర్ణయంతో కార్మికుల వారసులకు న్యాయం జరుగుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట అలియాస్ పేర్ల బాధితులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలను సోమవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి పర్సనల్ జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్ బాధితులకు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వం కార్మికులు దొరకని రోజుల్లో ఉద్యోగాల్లో చేరినప్పుడు పేర్లలో తప్పులు దొర్లాయని దీనివల్ల నేడు వారి పిల్లలకు ఉద్యోగాలు రాక తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారన్నారు. తప్పుడు పేర్లు ఉన్నాయని సింగరేణి విజిలెన్సు విభాగం విచారణపేరుతో వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. విజిలెన్సు విచారణలో ఉండటంతో వారసులకు యాజమాన్యం ఉద్యోగాలు ఇవ్వడంలేదన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం కోల్ బెల్ట్ ఎమ్మెల్యేల సమావేశంలో యాజమాన్యంతో చర్చించామని తెలిపారు. ఫలితంగా ముగ్గురు యాజమాన్య ప్రతినిధులు, ఇద్దరు ఏఐటీయూసీ, ఒకరు ఐఎన్‌టీయూసీ ప్రతినిధులతో కూడిన ఆరుగురు సభ్యుల కమిటీని యాజమాన్యం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ నెల రోజుల్లో సమస్యను అధ్యయనం చేసి పరిష్కార మార్గాన్ని చూపుతుందని ఆయన స్పష్టం చేశారు. యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు నెలరోజుల్లో సమస్యను పరిష్కరించని పక్షంలో కార్మిక వారసుల ఉద్యమ కార్యాచరణ ప్రకటించి పోరాడతామని ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి పరిస్కారానికి కృషిచేస్తానని స్పష్టం చేశారు. అలాగే గతంలో వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మికుల సమస్యను కూడా యాజమాన్యం మానవతా దృక్పథంతో పరిశీలించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, యూనియన్ నాయకులు వంగ వెంకట్, జి.వీరాస్వామి, శేషయ్య, రమణమూర్తి, గట్టయ్య, కిష్టాఫర్, సందెబోయిన శ్రీనివాస్, మాతంగి లింగయ్య, బండారి మల్లయ్య, నర్సయ్య, కార్మికుల వారసులు లక్క శ్రావణ్, ధనాల రాజేందర్,
జె.రాజేందర్, డిష్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.